vaarthapatrika.com

# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488

విలేకరులు కావలెను

వార్తపత్రిక

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వెలువడుతున్న వార్తపత్రిక దినపత్రికలో బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567- 87903 15659

ఎడిటర్ : మరే చిన్నబాబు తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 63 శుక్రవారం , ఏప్రిల్ 03, 2026 , పేజీలు -08 వెల : 2 /-

## విభజన హామీలన్నీ అమలు

# చేయాల్సిందే

- ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలి
- అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలి
- నిర్ణీత కాలపరిమితితో, పారదర్శక విధానంలో అమలు చేయాలి
- 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదు
- తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారు
- విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదు
- తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అనేకసార్లు అన్నారు
- ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దు
- 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదు
- కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోంది
- రాజ్యసభలో గళమెత్తిన తెలంగాణ ఎంపీలు
- సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం..



హైదరాబాద్ : రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సమయంలో తెలంగాణ ఎంపీలు గళమెత్తారు. 12 ఏళ్లు అవుతున్నా విభజన హామీలను ఇంకా అమలు చేయలేదని వారు వాపోయారు. ఏపీకి ఇస్తున్న ప్రాధాన్యత తెలంగాణకు దక్కడం లేదని వారు కేంద్రంపై మండిపడ్డారు. విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో అమలుకాని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి గుర్తు చేశారు. విభజన హామీలన్నీ అమలు చేయాల్సిందేనని, ఇప్పటివరకు హామీలు ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయనందుకు పరిహారం ఇవ్వాలని, 12 ఏళ్ల తర్వాత ఆస్తుల పంపకం పూర్తికాలేదని తెలిపారు. ఆస్తుల పంపకంపై రెండు రాష్ట్రాలు సంతృప్తిగా లేవని రేణుకా చౌదరి తెలిపారు. ఏపీ, తెలంగాణ ప్రజలు కవలపిల్లల వంటివారని, కలిసే ముందుకు సాగక తప్పదని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. బీజేపీతో సఖ్యత వల్ల ఏపీ కొంతవరకు సాధించుకుంటోందని, నాలుగైదు గ్రామాలు ఏ రాష్ట్రానికీ చెందకుండా పోయాయని గుర్తు మిగతా 2లో...



## 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

- నియోజకవర్గ పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల చట్టసవరణ బిల్లుపై చర్చ

హైదరాబాద్ : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి 18 వరకు జరగనున్నాయి. నియోజకవర్గాల పునర్వి భజన బిల్లు, మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ బిల్లు ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నా హాలు చేస్తోంది. గురువారంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగియాల్సి ఉంది. ఐతే సభలను నిరవధికంగా మిగతా 2లో...

## గ్రూప్-1 నియామకాల్లో జోక్యానికి

## 'సుప్రీం' నిరాకరణ

- హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోమని స్పష్టం
- గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను డిస్మిస్ చేసిన జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం



హైదరాబాద్: ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ఉద్యోగ నియామకాల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. ఈ మేరకు గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు ఇంతకుముందు హైకోర్టును మిగతా 2లో...



## ఫ్యూచర్ సిటీ కార్యాలయం త్వరగా పూర్తి చేయండి..

- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- ఫ్యూచర్ సిటీ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

వివరాలు 2లో

## చేనేత కార్మికుల జీవితాలను

## అంధకారంలోకి నెట్టేసే కుట్రలు

- యూనిఫామ్‌ల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేశారు
- విద్యాశాఖ ఈ ఆర్డర్లపై వేలాది మంది చేనేత కార్మికులు ఉపాధి పొందుతున్నారు
- ప్రైవేట్ వ్యక్తులకు ఈ ఆర్డర్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



హైదరాబాద్ : రేవంత్‌రెడ్డి సర్కార్ చేనేత కార్మికుల జీవితాలను అంధకా రంలోకి నెట్టేసే కుట్రలు చేస్తున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో మండిపడ్డారు. సీఎం పర్యవేక్షణలో ఉన్న విద్యాశాఖ ఆధ్వర్యంలోని యూనిఫామ్‌ల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్డర్లపై ఆధారపడిన చేనేత కార్మికుల పొట్ట కొట్టే దుర్మార్గం చేస్తున్నారని విమర్శించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏటా సుమారు రూ.105 కోట్ల విలువైన యూనిఫామ్‌ల ఆర్డర్‌ను రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలకు ఇస్తుంటారని.. దీని ద్వారా సహకార సంఘాల్లోని వేలాది మంది చేనేత కార్మికులు ఉపాధి మిగతా 2లో...

## బెంగాల్‌లో 'బైబై మమత' అనే స్వరం వినిపిస్తోంది

- రాష్ట్రంలో 15 రోజులు ఉండి ప్రచారం నిర్వహిస్తా
- త్వరలో జరగబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును నిర్ణయిస్తాయి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



హైదరాబాద్ : బెంగాల్‌లో ప్రతి మూలలో 'బైబై మమత' అనే స్వరం వినిపిస్తోందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారడం ఖాయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నియోజకవర్గమైన భవానీపుర్‌లో గురువారం ఏర్పాటు చేసిన సభలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రాముఖ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తాను రాష్ట్రంలో 15 రోజులు ఉండి ప్రచారం నిర్వహిస్తానని అమిత్ షా ప్రకటించారు. అలాగే ప్రజలతో మరిన్ని సమావేశాలు మిగతా 2లో...



## తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న కిషన్ రెడ్డి

చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నాడు
తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయాడు
నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు
ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందనడం చారిత్రక అవాస్తవం

వివరాలు 2లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

# సమర్థుడు

- ఒకవైపు అప్పులు తీరుస్తూ.. ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాడు
- అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం
- దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యాన్ని ఇస్తున్నారు
- పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుంది
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

హైదరాబాద్ : అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మోమిన్ పేట్ మండలం బూర్గుపల్లి, అమ్రాది కలాన్ గ్రామ సభలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు గ్రామాలలోని ప్రజలకు అందాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేస్తున్నదన్నారు. అదేవిధంగా ప్రభుత్వం మీకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, పథకాలను ప్రజలకు వివరించడంతో పాటుగా అవసరాలను తెలుసుకుని పరిష్కరించేందుకు అధికారులు స్వయంగా గ్రామాలకు వస్తున్నారని ఆయన అన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మీ పథకంలో మా అక్కా చెల్లెల్లకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తున్నని, ఇప్పటి వరకు మహిళలు పదివేల కోట్ల రూపాయల ప్రయాణాలు చేశారు. 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకంలో పేదల ఇళ్లకు ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షలకు పెంపు కల్పించడం జరిగిందన్నారు. ఇక ఈ ఏడాది నుంచి రాష్ట్రంలోని కుటుంబాలన్నింటికి భరోసా ఉండాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ మిగతా 2లో...

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి

# విద్యా కల్పనే లక్ష్యం

- ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది..
- ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి: రాష్ట్రంలో నడుస్తున్న ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభు త్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలు కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మంత్రి గురువారం పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేరెళ్ల గ్రామానికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ. 134.90 కోట్ల ప్రభుత్వం అందించిందని మంత్రి తెలిపారు. రైతు బీమా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, గ్యాస్ సబ్సిడీ చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇందిరా మహిళా శక్తి, వడ్డీ లేని రుణాలు కొత్త రేషన్ కార్డులు వంటి పథకాలను ప్రభుత్వం ప్రజలకు అందజేస్తుందని మంత్రి వివరించారు. కొత్తగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని , ఇందులో భాగంగానే ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పి స్తున్నామని మంత్రి వివరించారు. మిగతా 2లో...

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది
- ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చాం
- ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ నెంబర్ కేటాయిస్తాం
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది
- సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి పొంగులేటి



వివరాలు 2లో

గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిని ప్రతి రైతుకు ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపామని, ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చామని, అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ఎన్నికైందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## నమ్మకానికి, మానవత్వానికి భారత్ నిలయం

వివరాలు 10లో

(మొదటి పేజీ తరువాయి)

# 16 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

వాయిదా వేయకుండా ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ స్థానాలను 543 నుంచి 816కు పెంచి, అందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వు చేసే విధంగా బిల్లులో మార్పులు చేయనున్నట్లు సమాచారం. దీనిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత వారం ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతోపాటు కాంగ్రెసేతర విపక్ష నేతలతోనూ చర్చించారు. అయితే లోక్ సభ స్థానాల పెంపు విషయంపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ తో పాటు తృణముల్ కాంగ్రెస్ తో కేంద్రం మాట్లాడాల్సి ఉంది.

## చేనేత కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టేసే కుట్రలు

పొందుతున్నారని గుర్తుచేశారు. సంక్షేమ శాఖలు, ఇతర డిపార్ట్మెంట్లకు సంబంధించిన రూ.200 కోట్ల విలువైన దుప్పట్లు, ఇతర దుస్తుల పంపిణీకి సంబంధించిన ఆర్డర్‌ను సైతం టెస్కోకు ఇప్పటికీ ఇవ్వకపోవడం కార్మికులను సంక్షోభంలోకి నెట్టివేయడమేనని పేర్కొన్నారు. గడువు ముగిసినప్పటికీ టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా ఆ సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు కావాల్సిన ప్రైవేట్ వ్యక్తులకు ఈ ఆర్డర్లను ఇచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని ఆరోపించారు. చేనేత కార్మికులకు అన్యాయం చేసే ఈ చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలని.. లేదంటే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ స్థాయి విద్యా కల్పనే లక్ష్యం

**ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుంది..** ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తు, కుటుంబ పెద్ద ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల పాలు కాకుండా ఇందిరమ్మ జీవిత ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెడుతున్నట్లు మంత్రి వివరించారు. ప్రభుత్వం విద్యకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నేరెళ్ల గ్రామంలో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేస్తున్నామన్నారు. పేద ప్రజలు తమ పిల్లలకు ప్రైవేటు విద్యను అందించలేని స్థితిలో ఉన్నారని వారికి నాణ్యమైన ప్రభుత్వ విద్యను అందించాలనేది ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని మంత్రి అడ్లూరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్య కోసం అనేక నిధులు కేటాయిస్తుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని మంత్రి పిలుపునిచ్చారు. నేరెళ్ల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు తీసుకున్న నిర్ణయాలను ప్రణాళిక ప్రకారం అమలు చేస్తామని మంత్రి తెలిపారు.

## బెంగాల్‌లో 'బైబై మమత' అనే స్వరం వినిపిస్తోంది

నిర్వహిస్తానని షా పేర్కొన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికలు బెంగాల్ భవిష్యత్తును నిర్ణయిస్తాయని షా వ్యాఖ్యానించారు. అలాగే, భవానీపుర్ పోరును ప్రతిష్టాత్మకంగా మలుస్తూ షా వ్యాఖ్యలు చేశారు. భవానీపుర్ నియోజకవర్గంలో సీఎం మమతకు పోటీగా బీజేపీ నేత సువేందు అధికారి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. అందులో పాల్గొన్న అమిత్ షా ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఇక, బంగాల్? ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి భవానీపుర్‌తో పాటు నందిగ్రామ్ నియోజకవర్గంలో కూడా పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో నందిగ్రామ్‌లో మమతాను ఓడించారు. అయితే, సువేందుతో పాటు మరికొంతమంది నామినేషన్? దాఖలు చేశారు. బీజేపీకి చెందిన స్వపన్ దాస్ గుప్తా, శత్రుంజ ఘోశ్?, సంతోశ్? పాఠక్ కూడా తమ తమ స్థానాల నుంచి నామినేషన్లు దాఖలు చేశారు. దిలా ఉండగా, 2021లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించి 213 సీట్లు గెలుచుకుంది. బీజేపీ 77 సీట్లతో రెండో స్థానంలో నిలిచింది. అనంతరం భవానీపుర్ ఉపఎన్నికలో మమతా బెనర్జీ విజయం సాధించి తిరిగి అసెంబ్లీలోకి వచ్చారు. అయితే, ఈ సారి అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి భవానీపుర్ ప్రధాన ఆకర్షణగా మారింది. మమతా వర్సెస్? సువేందు అధికారి పోరు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.మరోవైపు, ఎన్నికల సమయం దగ్గరపడుతున్న కొద్దీ గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు ప్రచారాలు జోరుగా సాగిస్తున్నాయి. ఒకరిపై ఒకరు మాటల యుద్ధంతో విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలో తృణమూల్ కాంగ్రెస్ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. బీజేపీ ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేస్తోందని, అధికారులను అన్యాయంగా బదిలీ చేస్తోందని ఆరోపిస్తోంది. దీనికి ప్రతిగా బీజేపీ, రాష్ట్ర ప్రభుత్వం అక్రమ వలసలను ప్రోత్సహిస్తోందని విమర్శిస్తోంది.కాగా, బంగాల్‌లో మొత్తం 294 అసెంబ్లీ స్థానాలకు రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 23, 29 తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. అలాగే, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత తీవ్రతరం అవుతోంది. ప్రచార ర్యాలీలు, రోడ్‌షోలు, ఆరోపణలు, ప్రతిఆరోపణలతో బంగాల్? రాజకీయాలు వేడెక్కుతున్నాయి. అయితే, ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎలాంటి తీర్పు ఇస్తారో అన్నది ఆసక్తిగా మారింది.

## గ్రూప్-1 నియామకాల్లో జోక్యానికి 'సుప్రీం' నిరాకరణ

ఆశ్రయించారు. మూల్యాంకనంలో తప్పులున్నాయని, నోటిఫికేషన్ రద్దు చేసి.. మళ్లీ పరీక్షలు నిర్వహించాలని కోరారు.విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్.. గ్రూప్-1 పరీక్షలో అక్రమాలు కనిపించలేదని తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ వాదనలు పరిగణనలోకి తీసుకోకుండానే హైకోర్టు తీర్పునిచ్చిందని కోర్టుకు వివరించారు. మూడుసార్లు మూల్యాంకనం జరిగిందని టీజీపీఎస్సీ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అక్రమాలకు తావులేకుండా నియామక ప్రక్రియ చేపట్టినట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# తెలంగాణకు తీరని ద్రోహం చేస్తున్న కిషన్ రెడ్డి

**తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయాడు**
**నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు**
**ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందనడం చారిత్రక అవాస్తవం**

కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి హరీష్ రావు సీరియస్ కామెంట్స్ చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'గురువారం రాజ్యసభలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పచ్చి అబద్దాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నాడు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కిషన్ రెడ్డి నేడు పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డాడు. ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహం. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమే. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉంది. ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్.. తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చి మీరు చేసిన ద్రోహాన్ని ఎండగట్టిన విషయాన్ని మర్చిపోయి నేడు ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్లు చరిత్రను వక్రీకరిస్తున్నారు. మీరు పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారు. ఇది మీ కుట్రకు నిదర్శనం. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్నే నేడు కిషన్ రెడ్డి పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బీజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యం. ప్రపంచంలోనే అతి పెద్ద బహుళ దశల ఎత్తిపోతల ప్రాజెక్టుగా కాళేశ్వరం నిర్మించడం అబద్ధమా?. 148 మీటర్ల దిగువ ప్రాంతం నుంచి 618 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం అబద్ధమా?. ఈరోజు, ఈ నిమిషానికి మండుటెండల్లో సైతం కాళేశ్వరం ప్రాజెక్ట్ కాల్వల ద్వారా జలాలు రైతుల పొలాలకు చేరుతుండటం అబద్ధమా? ఏది అబద్ధం కిషన్ రెడ్డి?. పంట పొలాల్లో పారుతున్న కాళేశ్వరం జలాలను చూపించేందుకు నేను సిద్ధం వచ్చేందుకు మీకు దమ్ముందా?. మీరు కేబినెట్ మంత్రిగా ఉండి.. ఏ ప్రభుత్వం అయినా ప్రజా ధనంతోనే నిర్మాణాలు చేస్తుందన్న ఇంగితం మరిచి కేసీఆర్ జేబులోంచి డబ్బు ఖర్చు పెట్టారా అని అడగడం మీ అవివేకానికి, అతి తెలివికి నిదర్శనం.

## విభజన హామీలన్నీ అమలు

# చేయాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

ఆవేదన వ్యక్తం చేశారు. నిర్ణీత కాలపరిమితితో విభజన హామీలు అమలు చేయాలని, పారదర్శక విధానంలో విభజన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ.1.47 లక్షల కోట్ల విభజన ఆస్తుల పంపకాలు పూర్తికాలేదని తెలిపారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం ఆటలాడుతోందని, విభజన హామీలు అమలు చేయనందున 2 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. కేసీఆర్ చేసిన ఎంతో పోరాటం వల్ల తెలంగాణ సాకారమైందని బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి అన్నారు. ప్రాంతాలుగా వేరవుదామని, అన్నదమ్ముల్లా కలిసుందాం అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. తెలంగాణ అనుమతి లేకుండానే కొన్ని మండలాలను ఏపీలో కలిపారని, తెలంగాణ మండలాలను ఏపీలో విలీనం చేసేటప్పుడు కనీసం చర్చ కూడా జరగలేదని ఆరోపించారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోడీ అనేకసార్లు అన్నారని, ఏపీ విభజన బిల్లును ఏపీ పునర్నిర్మాణ బిల్లుగా చేయొద్దని డిమాండ్ చేశారు. 12 ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం ఎలాంటి సహాయం చేయట్లేదని విమర్శించారు. కేంద్రం సహకరించకున్నా తెలంగాణ అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇవాళ దేశంలోనే అత్యధికంగా వరి



పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని గుర్తు చేశారు. విభజన చట్టం ప్రకారం తెలంగాణకు కూడా హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**సురేశ్‌రెడ్డి, కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం..**

రాజ్యసభలో కాళేశ్వరం అంశంపై సురేశ్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మధ్య వాగ్వాదం జరిగింది. సీఆర్ పాటిల్ వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.సీఆర్‌పాటిల్ తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం గురించి కేంద్రమంత్రి ఏకపక్షంగా వ్యాఖ్యలు చేశారని సురేశ్‌రెడ్డి తెలిపారు. రూ.లక్ష కోట్లు నదిలో కొట్టుకుపోయాయని కేంద్రమంత్రి మాట్లాడారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంటే కేవలం ఒక్క డ్యామ్ మాత్రమే కాదని, ఒక్క డ్యామ్‌లో రెండు పిల్లర్లు మాత్రమే కుంగితే మొత్తం ప్రాజెక్టు వృథా అన్నట్లుగా మాట్లాడారని అన్నారు. తెలంగాణతో పాటు ఏపీ కూడా అభివృద్ధి చెందాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ నగరం ఏపీ వాళ్లతో పాటు ఎంతోమందికి గమ్యస్థానంగా ఉందని పేర్కొన్నారు.సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని నిపుణుల కమిటీ చెప్పిందని, కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ కుటుంబం ఒక ఏటీఎంగా వాడుకున్నదని విమర్శించారు. కనీసం ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. లక్ష కోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న రేవంత్‌రెడ్డి

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధుడు

(మొదటి పేజీ తరువాయి)

జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. బడికి వెళ్ళే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, ఆకలితో ఉండొద్దనే ఉద్యేశంతో ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఉదయం పూట అల్పాహారం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు అదేవిధంగా ఇంటర్ మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన సౌకర్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధుడు కాబట్టి గత ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుతూ మరోవైపు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుందని, పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు ఇచ్చామని అదేవిధంగా పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సొంత స్థలం లేకపోతే స్థలం ఇచ్చి ఇళ్ళు



మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డెబ్భై వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీతో పాటు ప్రైవేటు రంగంలో 15 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరిగిందని స్పీకర్ తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు లేకపోతే మన ప్రభుత్వంలో తులం బంగారం వచ్చేది, మా అక్కా చెల్లెల్లకు నెలకు 2,500 రూపాయలు వచ్చేవి, పెన్షన్లు పెరిగేవనీ ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల నాటికి మహిళలకు ఇచ్చిన హామీ మేరకు 2500 రూపాయలు ఇయ్యకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగనని త్వరలోనే కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క రోడ్డు వేయలేదు, నేను ఇప్పటికే 600 కోట్లతో రోడ్లు వేయించానని ప్రతి గ్రామంలో 50 లక్షలతో సిసి రోడ్లు వేయించడం జరిగిందని ఆయన తెలిపారు. మన ప్రాంతానికి నీళ్ళు రాకుండా గత ప్రభుత్వ పెద్దలు అడ్డు పడి ప్రాణహిత-చేవెళ్ల, పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలను ఆపారని ఆయన అన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి ద్వారా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి మన ప్రాంతానికి సాగునీరు అందిస్తామని ఆయన తెలిపారు. ఎండాకాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో శ్మశానవాటికకు వెళ్లడానికి రోడ్డు అడిగారు, వెంటనే మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో పార్టీలకు అతీతంగా అందరిని కలుపుకుని గ్రామ అభివృద్ధికి పనిచేయాలని ఆయన సూచించారు. కోట్ పల్లి మండలం మోత్కుపల్లి గ్రామానికి ఉత్తమ గ్రామంగా జాతీయ అవార్డుతో పాటు యాభై లక్షల నగదు బహుమతి పొందడం జరిగిందని ఆయన తెలిపారు. మోత్కుపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని అన్ని గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది
- ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చాం
- ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ నెంబర్ కేటాయిస్తాం
- ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రభుత్వమిది
- సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**ఆమనగల్లు:** గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిని ప్రతి రైతుకు ఇచ్చిన హామీ మేరకు బంగాళాఖాతంలో కలిపామని, ప్రతి రైతుకు భద్రత కల్పించేలా భూభారతిని అమల్లోకి తెచ్చామని, అందులో భాగంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో సమీకృత భూభారతి పైలట్ ప్రాజెక్టు ఎన్నికైందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ విటాయిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి సమీకృత భూభారతి పోర్టల్ ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు ప్రతి



గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి మనిషికి ఆధార్ నెంబర్ లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు సర్వేనెంబర్ కు భూధార్ నెంబర్ కేటాయిస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెవెన్యూ శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేశామన్నారు. 10572 గ్రామాలకు విఆర్ఏలను నియమించినట్లు, సర్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంతో 2 దశల్లో సుమారు 6000 లైసెన్సుడు సర్వేయర్ లను నియమించినట్లు తెలిపారు. భూ భారతి చట్టంలో రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆ సర్వే నెంబర్ కు సంబంధించిన సరిహద్దులు ఉంటాయని, ప్రతి రైతుకు భూభారతి భరోసా లాంటిది అన్నారు.

మరో 3500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించండి..

కల్వకుర్తి నియోజకవర్గానికి గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి 3500 ఇందిరమ్మ ఇల్లు కేటాయించారని, 80% మొదటి దశ ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాలు పూర్తయ్యాయని, నియోజకవర్గానికి మరో 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఎమ్మెల్యే నారాయణరెడ్డి మంత్రిని కోరారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణ కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్, జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి, విద్యాశాఖ అధికారి సుసింధర్ రావు, ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యాట గీత, మున్సిపాలిటీ చైర్మన్ పత్య నాయక్, తహసీల్దార్ ఖాద్రి, మున్సిపాలిటీ కమిషనర్ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, యాట నర్సింహా, బిచ్య నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీ కార్యాలయం త్వరగా పూర్తి చేయండి..

## అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

ఫ్యూచర్ సిటీ కార్యాలయం, స్కిల్ యూనివర్సిటీ భవనాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గురువారం ఫ్యూచర్ సిటీలో నిర్మాణాల పురోగతిని ఆయన పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కాగా రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట్‌లో 20 ఎకరాల్లో రు.19 కోట్లతో భారత్ ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సిడిఎ) కార్యాలయానికి గతేడాది సెప్టెంబర్?లో సీఎం రేవంత్ రెడ్డి పునాది రాయి వేశారు. అయితే ఇవాళ కేరళం పర్యటన ముగించుకుని వచ్చిన ముఖ్యమంత్రి అనంతరం ఫ్యూచర్ సిటీ నిర్మాణాలను పరిశీలించారు.

## 9వ వార్డులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

### ముఖ్య అతిథిగా చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్





**చౌటుప్పల్,ఏప్రిల్ 02,(వార్త పత్రిక) :**తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కొరకు చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డులో వార్డు సభ నిర్ణయించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వార్డు ప్రజలతో చర్చించి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి పేదవారికి అందే విధంగా ఈ వార్డు సభలు నిర్ణయించాలని అన్నారు,ప్రభుత్వం చేపట్టిన వివిధసంక్షేమ పథకాల పై వార్డు ప్రజలతో చర్చించి. ప్రభుత్వం సంక్షేమ పథకాలు లబ్ధిపొందిన లబ్ధిదారుల పేర్లను చదివి వినిపించారు, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతీ, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, మహిళా శక్తి, రైతు బరోసా, మహిళా సంఘాల వడ్డీ రుణాలు తదితర పథకాలను సంబంధిత శాఖల అధికారుల నుండి అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వెంకటరామిరెడ్డి,వార్డు అధ్యక్షులు,వార్డు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా హనుమాన్ జయంతి శోభయాత్ర

### ప్రారంభించిన చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్




**చౌటుప్పల్,ఏప్రిల్ 02,(వార్త పత్రిక) :**హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో 9వ,14వ వార్డులలో గల పెరుమాండ్ల ఆంజనేయస్వామి, పాటిమీది భక్తాంజనేయ దేవస్థానంలో (హనుమాన్ శోభాయాత్ర)

అత్యంత వైభవంగా ప్రారంభించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ జెండా ఊపి స్వామి వారి శోభాయాత్ర ప్రారంభించారు.కాషాయ వస్త్రాలతో భక్తులు, జై హనుమాన్ నినాదాలతో, మారుమోగుతున్నాయి.ఆటపాటలతో జైశ్రీరామ్.. జై హనుమాన్ నినాదాలతో పురవీధులలో భక్తి శ్రద్ధలతో పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ ,మాజీ కౌన్సిలర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు,ఆలయ అర్చకులు, దేవాలయ కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

**- తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు**



**వార్త ప్రతిక :-మద్దిరాల :**గురువారం మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామ వాస్తవ్యులు బీసీ రాజ్యాధికార పార్టీ మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు ఉడుగుల ఐలయ్య మంజుల దంపతుల ఏకైక పుత్రిక సమత ను మద్దిరాల గ్రామానికి చెందిన పాక లింగయ్య మల్లికాంబ గారల ఏకైక కుమారుడు శ్రావణ్ కుమార్ వెడ్స్ సమతా వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ మహబూబాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి దుండి వెంకటేశ్వర్లు పిప్పళ్ళ రాజు.గుర్రం యాకయ్య గౌడ్.ఉడుగుల సుధాకర్ జెల్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు

## పంతంగి గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక



**చౌటుప్పల్,ఏప్రిల్ 02,(వార్త పత్రిక) :**99 రోజుల ప్రగతి ప్రణాళిక ప్రత్యేక గ్రామసభ పంతంగి రైతు వేదికలో గ్రామ సర్పంచ్ కాకి శ్రీలత సుందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత సుందర్ మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు గ్రామంలో ఇంకా అర్హులు సంబంధించిన పెన్షన్లు, రైతులకు సంబంధించిన ఎరువులు,రైతుబంధు, మహిళా సంఘం లోన్ల వివిధ అంశాల పై గ్రామ సభలో చర్చించి తీర్మానం చేయడం జరిగినది.ఈ గ్రామ సభలో మండల ఏవో ముత్యాల నాగరాజు,అర్టికల్చర్ ఆఫీసర్ కవిత,మహిళా సంఘం ఏపీఎం ,గ్రామ కార్యదర్శి శ్రీకాంత్,ఉపసర్పంచ్ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది

# శస్త్రచికిత్స పితామహుడు'సుశ్రుతుని'స్ఫూర్తితో..ఏజెన్సీ గుండెకాయలో అత్యాధునిక వైద్య విప్లవం

**-ఒకే రోజు మూడు కీలక ఆపరేషన్లు విజయవంతం చేసిన టేకులపల్లి 'రిమ్స్' వైద్య బృందం.**

**-నగరాలకు దీటుగా మారుమూల ప్రాంతంలో కార్పొరేట్ స్థాయి చికిత్స**

**వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 2 :**భారతీయ ప్రాచీన వైద్య విజ్ఞానం ప్రపంచానికే దిశానిర్దేశం చేసింది.వేల ఏళ్ల క్రితమే మహర్షి సుశ్రుతుడు క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించి భారతావనిని వైద్యానికి పుట్టినిల్లుగా మార్చారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ,నేటి ఆధునిక కాలంలో అత్యాధునిక సాంకేతికతను జోడించి..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టేకులపల్లి మండలం ఒక అరుదైన వైద్య విజయానికి సాక్షిగా నిలిచింది.స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని రిమ్స్ హాస్పిటల్ వైద్యులు గురువారం ఒకే రోజు మూడు వేర్వేరు కీలక శస్త్రచికిత్సలను అత్యంత విజయవంతంగా నిర్వహించి అందరినీ ఆశ్చర్యపరిచారు.ఒకవైపు



24 గంటలుగా తీవ్రమైన కడుపునొప్పితో,అత్యవసర స్థితిలో వచ్చిన అపెండిక్స్ రోగికి ప్రాణాపాయం తప్పించగా..మరోవైపు మహిళా ఆరోగ్యానికి కీలకమైన హిస్టరెక్టమీ(గర్భసంచి తొలగింపు)ఆపరేషన్‌ను గైనకాలజీ విభాగం విజయవంతం చేసింది.అలాగే శరీరంలోని కణితి గడ్డలను తొలగించే లిపోమా సర్జరీని కూడా అత్యున్నత ప్రమాణాలతో పూర్తి చేశారు.మారుమూల గిరిజన ప్రాంతంలో ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లు ఒకే రోజు జరగడం విశేషం.ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ నరేష్ మాట్లాడుతూ.."ప్రాచీన కాలం నుండి వైద్యుడిని దైవంతో సమానంగా చూసే సంస్కృతి మనది.ఆ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యం అందించడమే మా లక్ష్యం.అనుభవజ్ఞులైన ఎం.ఎస్ సర్జన్లు,అనస్తీషియా నిపుణుల సమన్వయంతోనే ఈ విజయం సాధ్యమైంది.ప్రస్తుతం రోగులందరూ కోలుకుంటున్నారు" అని ధీమా వ్యక్తం చేశారు.వైద్యం కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా,టేకులపల్లిలోనే ఇలాంటి ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.రిమ్స్ ఆసుపత్రి యాజమాన్యాన్ని,వైద్య బృందాన్ని ఈ ప్రాంత ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు

# ప్రభుత్వ సంకల్పం నెరవేర్చే విధంగా పనిచేయాలి..

**- అబ్బాయిపాలెం గ్రామ సభలో**

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి**

**వార్త ప్రతిక :-మరిపెడ :**ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత రెండు సంవత్సరాల మూడు నెలలు ప్రజాపాలన పూర్తిచేసుకుని. ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చే విధంగా ముందుకు సాగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ బోడ సోమన్న అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్న సభలో యుగంధర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ



ఆర్థిక సమస్యలను అధిగమిస్తూ గత పాలకుల పాలల్లో జరిగిన లోపాలను సవరించుకొని సంక్షేమం అభివృద్ధి పేరుతో ఎక్కడ రాజీ పడకుండా మన ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని యుగంధర్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మేము పాలకులము కాదు సేవకులము అంటూ ప్రజల వద్దకు వెళ్లి అధికారులతో ప్రజలతో కలిసి ప్రజా పరిపాలన ముందుకు సాగుతుందన్నారు. ఈ క్రమంలో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి పొలాలు ప్రజలకు దక్కే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో బి వేణుగోపాల్ రెడ్డి, ఈ సభ కంటే ముందు ముఖ్యమంత్రి సందేశాన్ని గ్రామ సభకు వినిపించారు. ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉపసర్పంచ్ ఎస్ కె షరీఫ్, పంచాయతీ కార్యదర్శి బొమ్మ రెడ్డి శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు నందిపాటి ఉప్పలమ్మ, పుట్టబంతి సుజాత, ఉపేందర్, గ్రామస్తులు జిన్న లచ్చయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, కరోవర్ అలవాల యాదగిరి, వివో అధ్యక్షురాలు ఎస్ కె చాందిని, హెల్త్ సబ్ సెంటర్ ఇన్చార్జి సిహెచ్ రజిత, అంగన్వాడి టీచర్లు,

టీచర్లు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ బంగ్లా మున్సిపాలిటీ 3వ వార్డులో మౌలిక సదుపాయాల లోపాలు తక్షణ చర్యలు కోరుతూ వినతి పత్రం

**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నెలకొన్న మౌలిక సదుపాయాల లోపాలపై ఈరోజు జరిగిన మూడో వార్డు మహాసభలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్ వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 3వ వార్డులో ప్రజలు చాలా కాలంగా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మురుగు నీరు వీధుల్లో నిల్వ ఉండి దుర్వాసన వ్యాపిస్తున్నదని, దాంతో దోమల పెరుగుదల అధికమై డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.అదేవిధంగా అనేక వీధుల్లో సీసీ రోడ్లు లేకపోవడం వల్ల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు.ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని తెలిపారు. అత్యవసర సమ



యాల్లో అంబులెన్స్ వంటి సేవలు చేరుకోవడం కూడా కష్టసాధ్యమవుతోందని చెప్పారు.వీధిదీపాల కొరత కారణంగా రాత్రివేళల్లో చీకటి నెలకొని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని, ముఖ్యంగా మహిళలు, వృద్ధులకు భద్రతా సమస్యలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.ఇంకా అంగడి (మార్కెట్) ఆవరణ చెత్తతో, పెరిగిన మొక్కలు, చెట్లతో నిండిపోయి అస్వచ్ఛంగా మారిందని, ఇది ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో సంబంధిత మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి క్రింది చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు:డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించడం

సీసీ రోడ్లు నిర్మించడంవీధిదీపాలను మరమ్మతు చేసి కొత్త లైట్లు ఏర్పాటు చేయడం

అంగడి ఆవరణను శుభ్రపరచడం

ఈ సమస్యల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాలం సునీత రవీందర్ రెడ్డి కి మరియు వార్డు కౌన్సిలర్ రాములు కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు జాగృతి సుధాకర్ రెడ్డి, రమేష్, వెంకన్న, సత్యం, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను బతికుండగా.. డంపింగ్ యార్డ్ పెట్టనివ్వను

**- ఏప్రిల్ 7, 8 తేదీల్లో దీక్ష చేస్తా**

**- రాజకీయాలకు అతీతంగా ఉద్యమిద్దాం..**

**- స్వయంగా ముఖ్యమంత్రే.. డంపింగ్ యార్డును ప్రతిపాదించారు**

**- 3న బంద్ విజయవంతం చేయండి**

**- ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ప్రకటనను వెంటనే వెనక్కు తీసుకోవాలి**

**- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**- డంపింగ్ యార్డ్ ప్రతిపాదన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

**- ప్రభుత్వ ఉత్తర్వులను చదివి వినిపించిన కౌశిక్ రెడ్డి**



**వార్తాపత్రిక, హుజురాబాద్, ఏప్రిల్ 2 :** తాను బతికుండగా ఎట్టి పరిస్థితుల్లోనూ డంపింగ్ యార్డ్ పెట్టనిచ్చే ప్రసక్తి లేదని, ఎంతవరకైనా పోరాటానికి సిద్ధమని, ప్రభుత్వ వెంటనే డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని, రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డ్ పై ఉద్యమించాలని, ఈ నెల మూడున జరిగే హుజురాబాద్ బంద్ విజయవంతం చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన సిర్సపల్లి సమీపంలోని డంపింగ్ యార్డ్ ప్రతిపాదిత స్థలాన్ని బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని, ఇది ప్రజల జీవిత సమస్య అని, నిజంగానే ఇక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టమవుతుందని, రైతులు మహిళలు పిల్లలు ఇబ్బందులు పడతారని, పశుపక్షాదుల ఉనికి సైతం ప్రశ్నార్థకమవుతుందని పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలు ముక్తకంఠంతో డంపింగ్ యార్డ్ వద్దని కోరుకుంటున్నారని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కి డంపింగ్ యార్డ్ వద్దని, హుజురాబాద్ ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని దండం పెట్టి చెప్పానని ఆయన తెలిపారు. "నాపై కోపం ఉంటే నన్ను ఉరి తీయండి.. జైలుకు పంపండి.. కానీ నా నియోజకవర్గ ప్రజలను ఇబ్బంది పెట్టద్దు.. హుజురాబాద్ గడ్డ పోరాటాల అడ్డ.. నాడు తెలంగాణ రాష్ట్ర సాధనలో హుజురాబాద్ కమలాపూర్ ప్రాంతం కీలకపాత్ర పోషించింది.. ఈ ప్రాంతానికి పోరాటాలు కొత్త కాదు" అని ఆయన ఉద్వేగంగా అన్నారు. డంపింగ్ యార్డ్ వ్యవహారంలో ఎవరు బురద చల్లేందుకు ప్రయత్నించవద్దని, స్వయంగా ముఖ్యమంత్రి డంపింగ్ యార్డ్ ను ప్రతిపాదించారని ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఆయన ఈ సంద ర్భంగా చదివి వినిపించారు. డంపింగ్ యార్డ్ రద్దు విషయంపై తాను ముఖ్యమంత్రికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు లేఖలు ఇప్పటికే రాసినట్టు ఆయన వివరించారు.

### 7, 8 తేదీల్లో దీక్ష చేస్తా : కౌశిక్ రెడ్డి

డంపింగ్ యార్ హుజురాబాద్ ప్రజలందరి జీవన్మరణ సమస్య అని, ఒకవేళ ప్రభుత్వం ప్రకటనను వెనక్కి తీసుకోకపోతే, డంపింగ్ యార్డ్ ను రద్దు చేయకపోతే తాను ఈ నెల 7, 8 తేదీలలో స్వయంగా జేఏసీ శిబిరంలో దీక్షలో పాల్గొంటానని, 7 న ఉదయం 7 గంటల నుండి 7 వ తేదీన సాయంత్రం 5 గంటల వరకు దీక్ష చేస్తానని అయన వెల్లడించారు. ఆ లోపే ప్రభుత్వం నుండి అనుకూలమైన ప్రకటన వస్తుందని ఆశిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.

### 3 న బంద్ విజయవంతం చేయండి

బందును అడ్డుకోవాలని పోలీసు అధికారులు ప్రయత్నం చేయవద్దని, పోలీసులు వందలాది మంది ఉంటే హుజురాబాద్ లో లక్ష మంది ప్రజలు ఉన్నారని, ప్రజా పోరాటాన్ని ఎవరు ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. హుజురాబాద్లో మూడో తేదీన బంద్ శాంతియుతంగా జరుగుతుందని బంద్ విషయాన్ని పోలీసు అధికారులతో కూడా చర్చించి సహకరించాలని కోరానని, డంపింగ్ యార్డ్ ఏర్పాటయితే పోలీసులకు కూడా ఇబ్బంది జరుగుతుందని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ కాంగ్రెస్ బిజెపి సిపిఐ సిపిఎం తో పాటు అన్ని పార్టీలు స్వచ్ఛంద సంస్థలు అన్ని వర్గాలు బందులో పాల్గొనాలని, ప్రజలు డంపింగ్ యార్డ్ అంశంపై సీరియస్ గా ఉన్నారన్న సంకేతం ప్రభుత్వానికి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. హుజురాబాద్ బంద్ విషయమై ఇప్పటికే వ్యాపార వర్గాలతో తాను చర్చించానని, అత్యవసర సేవలైన దవాఖానాలు మెడికల్ షాపులు తప్ప మిగతావి అన్ని బంద్ పాటించాలని, అందరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నిజానికి నాలుగో తేదీన బంద్ పట్టిద్దామని అనుకున్నామని కానీ తనను సిఐడి విచారణకు హాజరుకావాలని చెప్పినందున చట్టాన్ని గౌరవించే ఉద్దేశంతో తాను మూడో తేదీన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### టెండర్లు వేయొద్దు

డంపింగ్ యార్డ్ కం ఎనర్జీ ప్లాంట్ కాంట్రాక్ట్ పనులకు ఏవి కూడా టెండర్ వెయ్యొద్దని, వేస్తే తప్పకుండా అడ్డుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ జవహర్ నగర్ లోనూ ఇలాగే ప్లాంట్ పెడితే ప్రస్తుతం అక్కడ జనాలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని స్వయంగా అందరూ చూస్తున్నారని, ఎమ్మెల్యే మల్లారెడ్డి కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులు చెప్పారని, అక్కడ ప్రస్తుతం ఏమీ చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు.

# దళారుల చేతిలో రైతులు

## మోసపోవద్దు:ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**-బేతంపూడిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం**
**-రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన అజెండా**



**వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 2** :రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని,రైతులు తాము పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య అన్నారు.గురువారం టేకులపల్లి మండలం బేతంపూడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పిఎసిఎస్)ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటివి ఒక రైతుకు విత్తనం వేసిన దగ్గర నుండి పంట అమ్మే వరకు అండగా నిలిచే ఈ సంస్థలు ఇవి రైతులకు మద్దతు ధర కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు.మద్దతు ధర ఇవ్వకుండా రైతులను మోసం చేసే దళారులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,అవసరమైతే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాన్ని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లీశ్వరి,సీనియర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ రాజేష్,మండల ఏవో అన్నపూర్ణ,టేకులపల్లి సర్పంచ్ బోడా బాలు నాయక్,దాస్ తండా సర్పంచ్ చందర్ సింగ్ రాథోడ్,పెగళ్లపాడు సర్పంచ్ కోరం హనుమంతు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా దేవా నాయక్,ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్,అలాగే సొసైటీ డైరెక్టర్లు,సీఈఓ చారీ,గుడిపూడి కృష్ణార్జునరావు,ఈది గణేష్,రెడ్యా నాయక్,పోశాలు,సంజయ్,
మధురెడ్డి,భూక్యా సర్దార్,సుధీప్ మరియు పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

# సింగరేణి ఆస్తులను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తారా:టీయూసీఐ నిప్పులు

**-కోయగూడెం పిట్-3ని సింగరేణికే కేటాయించాలి..లేదంటే పోరుబాటే**
**-చట్టాలపై అవగాహనతోనే కార్మిక విజయం-డ్రైవర్లకు యూనియన్ దిశానిర్దేశం**




**వార్తాపత్రిక:టేకులపల్లి,ఏప్రిల్ 2** :ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి మనుగడను ప్రశ్నార్థకం చేస్తూ, కోయగూడెం పిట్-3ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించడాన్ని టియుసిఐ(ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా)తీవ్రంగా ఖండించింది. గురువారం టేకులపల్లిలో నిర్వహించిన మోటార్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి వ్యతిరేక విధానాలపై గర్జించింది.సమావేశంలో జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న మాట్లాడుతూ..కేంద్రం వేలం పాట పేరుతో పిట్-3ని అరబిందో ఫార్మాకు కేటాయించడం వల్ల స్థానిక టిప్పర్ ఓనర్లు,డ్రైవర్లు వీధిన పడే పరిస్థితి వచ్చిందన్నారు."రాజ్యాంగం కల్పించిన'జీవించే హక్కు'ను కాలరాస్తూ,కార్మికుల పొట్ట కొట్టి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడం దారుణం.దారపాడు ఓసిలో నాణ్యత లేని బొగ్గు వల్ల రవాణా వ్యవస్థ కుప్పకూలింది. పిట్-3 పనులు ప్రారంభం కాకపోవడంతో వేలాది కుటుంబాలు ఫైనాన్స్ కిస్తీలు కట్టలేక ఆందోళనలో ఉన్నాయి"అని వారు పేర్కొన్నారు మోటార్ వాహనాల చట్టం మరియు కార్మిక హక్కులపై డ్రైవర్లకు వారు కీలక దిశానిర్దేశం చేశారు.ప్రతి డ్రైవర్ మోటార్ వాహనాల చట్టం-1988 నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలి.విధి నిర్వహణలో మద్యం సేవించడం,అతివేగం వంటివి నేరమే కాకుండా,ప్రమాదాలు జరిగినప్పుడు యూనియన్ అండగా నిలవడానికి చట్టపరమైన ఆటంకాలు ఏర్పడతాయని హెచ్చరించారు.ప్రమాదాల వల్ల డ్రైవర్లకే కాకుండా యావత్ కార్మిక వర్గానికి చెడ్డ పేరు వస్తోంది.నిబంధనల ప్రకారం వాహనాలను నడిపి,యజమానులకు లాభాలు చేకూర్చడంతో పాటు తమ కుటుంబాలను రక్షించుకోవాలని కోరారు. 15 ఏళ్లుగా పనిచేస్తున్న స్వీపింగ్ కార్మికులను తొలగించడం ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్ కు విరుద్ధమని, బాధితులందరికీ చట్టపరమైన న్యాయం జరిగే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు.సింగరేణి అధికారులు,ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పిట్-3ని సింగరేణికే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని,లేనిపక్షంలో సింగరేణి వ్యాప్తంగా చలో కొత్తగూడెం కార్యక్రమానికి పిలుపునిస్తామని నాయకులు హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఏరియా కార్యదర్శి జర్పుల సుందర్, నాయకులు షేక్ షఫీ,రాజేష్,చోటు,విసం కృష్ణ,సలీం,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భారీ అన్నప్రసాద వితరణ




**- డాక్టర్ సుహాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో సేవా కార్యక్రమం**

**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 02:**హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని డాక్టర్ సుహాస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆవరణంలో గురువారం భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 2000 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదం అందించారు.నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామోదర్ గుప్తా కుమార్తె తరలపల్లి ధనలక్ష్మి, సుధీర్ కుమార్, డాక్టర్ సుహాస్ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. బ్రహ్మకుమారిస్ ఆశీస్సులతో, దామోదర్ గుప్తా పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కమిషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి. సర్వేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కాసాల నాగరాజు, అరవింద్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు.భక్తిశ్రద్ధలతో శ్రీ హనుమాన్ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, ఆలయానికి వచ్చిన భక్తులకు మరియు పట్టణ ప్రజలకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా నిర్వాహకులకు అతిథులు అభినందనలు తెలియజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన తరలపల్లి ధనలక్ష్మి, సుధీర్ కుమార్, డాక్టర్ సుహాస్‌లను జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.



ఈ తరహా సేవా కార్యక్రమాలు భక్తి పరవశంతో పాటు మానవీయ విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మరిపెడలో వివాహ రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్



**వార్త ప్రతిక :-మరిపెడ** :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు కౌన్సిలర్ రమేష్ సోదరుడు అశోక్ వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వధూవరులు అశోక్, స్వప్నలను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి, వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు.పాల్గొన్నారు.

# పంతంగి గ్రామంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు







**చౌటుప్పల్,ఏప్రిల్ 02,(వార్త పత్రిక)** :చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా హనుమాన్ దేవాలయంలో హనుమాన్ కి ప్రత్యేకంగా అభిషేకాలు చేయడం జరిగినది అనంతరం హను మాన్ ర్యాలీని చౌటుప్పల్ సిఐ మన్మథ కుమార్ జండా ఊపి ర్యాలీ ప్రారంభోత్సవం చేశార .కాషాయ వస్త్రాలతో భక్తులు,జై హనుమాన్ నినాదాలతో,ఆటపాటలతో గ్రామ రోడ్డు నుంచి భారీ సభ్యులతో ఉరి చివరి వరకు ర్యాలీ తీశారు.ఈ ర్యాలీలో గ్రామ పెద్దలు హనుమాన్ భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు హనుమాన్ ర్యాలీ పంతంగి గ్రామము పురవీధుల గుండా భారీ ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు

# హనుమాన్ శోభాయాత్రలో,, సేవా స్ఫూర్తి

**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2:**హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని



షాపూర్ నగర్ ఉషోదయ చౌరస్తాలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు మజ్జిగ, తాగునీటి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శోభాయాత్రకు విచ్చేసిన రామ-హనుమాన్ భక్తులకు సేవా దృక్పథంతో మజ్జిగ పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ శంభీపూర్ రాజు, ఏసీపీ బాల గంగా రెడ్డి, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ హాజరై భక్తులకు స్వయంగా మజ్జిగ పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమాన్ జయంతి మనకు భక్తి, ధైర్యం, సేవా తత్వం వంటి ఉన్నత విలువలను గుర్తు చేస్తుందని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించే ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఫిరోజ్, సాజిద్, పందిరి కార్తీక్, ముకుంద రావు, రవి కుమార్, ప్రసాద్ నాయుడు, ప్రశాంత్, శాంతి, సంజీవ్, చరణ్, ఎల్లేష్, డేవిడ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించి పదో తరగతి స్నేహితులు



**వార్త పత్రిక:-మద్దిరాల** :మద్దిరాల గ్రామానికి చెందిన పాక మల్లికాంబ - లింగయ్య గార్ల కుమారుడు శ్రవణ్ - సమత గార్ల వివాహ వేడుకలు మధు ఫంక్షన్ హాల్ నందు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పదవ తరగతి స్నేహితులు.ఈ కార్యక్రమంలో భాషబోయిన అనిల్. గంగుల వెంకటేష్ మల్యాల సాగర్. బోలగని ఉపేందర్. కందుకూరు మహేష్. కొంచెం వెంకటేష్. కొండ నరేష్. జంపాల సాయికిరణ్. చిలువేరు సాగర్. రాంపాక రాజీవ్.రావుల పవన్. మార్త శివకుమార్. గుండ గాని. పవన్. అంకటి మధు. భూతం శ్రావణ్. పాక మధు. నర్సింగ..మహేష్. మహేష్ తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్‌లో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరయ్యారు.హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని లాల్ సాబ్ గూడ, సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్, శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, షాపూర్ నగర్ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం సహా పలు ప్రాంతాల్లో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి భక్తి, ధైర్యం, శక్తి, సాహసాలకు ప్రతీక అని తెలిపారు. స్వామివారి కృపాకటాక్షాలు భక్తులందరిపై నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మైత్రి నగర్ హనుమాన్ దేవాలయ చైర్మన్ రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేష్, ఉపాధ్యక్షులు గణేష్, కోశాధికారి కృష్ణ, సభ్యులు షణ్ముఖ, నర్సింగ్ రావు, పాండు, శ్రీరామ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చందు, ప్రధాన కార్యదర్శి వేణు, అనిల్, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు తెలంగాణ సాయి, వారాల వినోద్, బలరాం రెడ్డి, గుబ్బల లక్ష్మీనారాయణ, కోల శ్రీకాంత్ ముదిరాజ్, రాజ్ కుమార్, సత్యనారాయణ గౌడ్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్టలో హనుమాన్ శోభాయాత్ర



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2:** హనుమాన్ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్టలో నిర్వహించిన శోభాయాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి జగద్గిరిగుట్టలో హిందూ వాహిని ఆధ్వర్యంలో సాలసార్ హనుమాన్ ఆలయం నుండి ఐడీపీఎల్ చౌరస్తా వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ శోభాయాత్రలో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ హనుమాన్ జయంతి హిందువుల ఐక్యత, ఆధ్యాత్మిక శక్తికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశంలో హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, యువత ధర్మబద్ధమైన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఐక్యత, శాంతి నెలకొనాలంటే ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అవసరమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సెల్ కో కన్వీనర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, నందనం దివాకర్, బక్క శంకర్ రెడ్డి, ఎంఎస్ వాసు, జెకె శేఖర్ యాదవ్, గరిగె శేఖర్, యువ నాయకులు రావుల పృథ్వి, సాయి నాథ్ నేత, సౌరబ్, భరత్ కుమార్, మురళి కృష్ణ, మంజునాథ్ తదితర బీజేపీ నాయకులు, హిందూ వాహిని కార్యకర్తలు, హిందూ బంధువులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి.. పాల్గొన్న ఎమ్మెల్యే



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 130వ డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని తెలుగు తల్లి నగర్‌లో సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ గర్వకారణమైన మహావీరుడు, సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. అన్యాయానికి ఎదురు నిలబడి ప్రజల స్వేచ్ఛ, గౌరవం కోసం తన ప్రాణాలను అర్పించిన మహానుభావుడని కొనియాడారు. ఆయన ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌండిన్య మహాముని సంఘం అధ్యక్షుడు ఎంఎస్ గౌడ్, సభ్యులు రాజు గౌడ్, రమణ, జిహెచ్ రాజు, పవన్, వెంకటేష్, సుబ్బారావు, కరాటే శ్రీను, శ్రీను, డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, బలరాం రెడ్డి, కోలా శ్రీకాంత్, రాజ్ కుమార్, గుబ్బల లక్ష్మీనారాయణ, సత్యనారాయణ గౌడ్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లింగారెడ్డిగూడెం గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర



**చౌటుప్పల్,ఏప్రిల్ 02,(వార్త పత్రిక) :**చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెం శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ శోభాయాత్ర భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. హనుమాన్ ఉత్సవ విగ్రహానికి 1వ వార్డు కౌన్సిలర్ కొసనం రాకేష్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ ఆంజనేయ స్వామి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. హనుమాన్ దేవస్థానం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర జై శ్రీరాం.. జై హనుమాన్ శరణుఘోషతో భక్తులు నృత్యాలు చేస్తూ గ్రామంలోని వీధుల గుండా శోభాయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. ఈ యొక్క శోభాయాత్ర కార్యక్రమంలో సుర్కంటి మహేందర్ రెడ్డి, ఏనాల రాజశేఖర్ రెడ్డి, సుర్కంటి కనకారెడ్డి, సుర్కంటి వెంకటరెడ్డి, పుష్కాగుల రమేష్ గౌడ్, తొర్పునూరి ఈశ్వర్ గౌడ్, తొర్పునూరి సురేష్ గౌడ్, నల్ల బాలరాజు యాదవ్, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, చింతల శశికాంత్ రెడ్డి, బొమ్మిరెడ్డి నిఖిల్ రెడ్డి, తొర్పునూరి లింగస్వామి, కొత్తమాసు శ్రీను, ఉష్కాగుల మురళి, తొర్పునూరి శ్రీను, సుర్కంటి యాదిరెడ్డి, పల్చం వెంకటేశం అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నార్సింగ్ పోలీస్ స్టేషన్లో కాంగ్రెస్ కార్యకర్తల ధర్నా

**- కంఠస్థుడు ఎమ్మెల్యే అభ్యర్థి కట్టా శ్రీనివాస్ గౌడ్ విడుదల**



**వార్తాపత్రిక గండిపేట్:** నార్సింగి పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత..పటాన్ చేరు నియోజకవర్గంలో గత రెండు రోజులుగా ఎమ్మెల్యే భూకబ్జాలు చేస్తూ పాల్పడుతున్నాడంటూ కాటా శ్రీనివాస్ గౌడ్ మీడియా సమావేశంలో మాట్లాడిన విషయం విధితమే. కాగా దానికి సమాధానంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇవన్నీ ఫేక్ మాటలుగా ఆధారాలు లేవని అవి నిరూపించు మాట్లాడాలని గాలి మాటలు మాట్లాడొద్దని సమాధానం చెప్పారు. దీనికి సవాల్ గ ఈరోజు ఉదయం 11 గంటలకు బీరంగూడ గుట్ట భ్రమరాంబిక మల్లికార్జున్ టెంపుల్ వద్దకు తడి బట్టలతో వస్తానని నువ్వు ఎలాంటి అవినీతికి పాల్పడకపోతే నువ్వు కూడా రావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి సవాల్ విసిరారు. ఉద్రిక్తత ల నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేసి నార్సింగ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు

దీంతో కాంగ్రెస్ కార్యకర్తలు నర్సింగి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. నార్సింగి పోలీసులు కొద్దిసేపటి క్రితం కాటా శ్రీనివాస్ గౌడ్ నీ విడుదల చేశారు.

## శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ దేవాలయం గంధంగూడ, అన్నదాన కార్యక్రమం



**వార్తాపత్రిక గండిపేట్:** హైదర్ షాకో డివిజన్, గంధంగూడ లోనీ శ్రీ శ్రీ శ్రీ కట్టమైసమ్మ దేవాలయం నందు ప్రతిపౌర్ణమి రోజు అన్న సమర్పణ కార్యక్రమం, భక్తులు పెద్ద ఎత్తున, పాల్గొని, అమ్మవారికి మొకు ్కొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు, అనం తరం కట్ట మైసమ్మ ఆలయకమిటీ సభ్యులు, మాట్లాడుతూ భక్తులు ఎవరైనా, అన్నదానం చేయాలనుకునేవారు, పౌర్ణమి ముందున, శ్రీశ్రీశ్రీ కట్ట మైసమ్మ దగ్గర, ఆలయ కమిటీ, సభ్యులను సంప్రదించి, అన్న దాన కార్యక్రమానికి అవసరమైన బియ్యం, పప్పు, కూరగాయలకు సంబం ిచిన' వస్తువుల కొరకై, కమిటీ సభ్యులను, సాంప్రదిం చవలసి ందిగా, కోరినారు, ఈ కార్య క్రమ ంలో మాజీ కార్పొరేటర్లు, తలారి పద్మావతి పాండు, తలారి శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కళ్యాణ తిరుపతి వార్షికోత్సవం



**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2:** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మా నగర్ ఫేస్-1లో ఉన్న కళ్యాణ తిరుపతి దేవాలయ 18వ వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవంగా భావించే వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. దేవాలయ అభివృద్ధికి, భక్తులకు సౌకర్యాల కల్పనకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు వినోద్ కుమార్, విజయ్, గురుబ్రహ్మం, సుధాకర్, బ్రహ్మం, నాగిరెడ్డి, శంకరయ్య, శివాజీ, రంగా సుబ్బయ్య, వెంకట్ రావు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్ చారి, శ్రీనివాస్ రెడ్డి, ఎండీ. నసీరుద్దీన్, రాకేష్ జలిగాం, నగేష్, డీజే రమేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి




**- సిపిఎం మండల కార్యదర్శి జి శ్రీరాములు**

**తుగ్గలి ఏప్రిల్ 02(వార్త పత్రిక):-**తుగ్గలి మండలంలో గత ఖరీఫ్ సీజన్లో అధిక వర్షాలు నేపథ్యంలో భారీగా నష్టపోయిన తుగ్గలి మండల రైతాంగాన్ని ఆదుకు నేందుకు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని సిపిఎం మండల కార్యదర్శి జి ,శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం నాడు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు తుగ్గలి మండలంను కరువు మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి జి, శ్రీరాములు మాట్లాడుతూ, గత వ్యవసాయ సీజన్ లో ముఖ్యంగా ఖరీఫ్ సీజన్ నందు ఆగస్టు మాసం నుండి అక్టోబర్ నెల వరకు అతివృష్టి నేపథ్యంలో ఖరీఫ్ సీజన్లో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు ఎకరాకు 8 నుండి 10 కింటాలు రావలసిన పత్తి మూడు నాలుగు క్వింటాలకే పరిమితమైందని అదేవిధంగా ఇతర వాణిజ్య పంటలు, వేరుశనగ, కంది ,ఆముదము జొన్న, మొక్కజొన్న వంటి పంటల దిగుబడి భారీగా పడిపోయిందని పెట్టుబడులు మాత్రం వేలకు వేలు పెట్టి దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి మండలాన్ని కరువు మండలం గా ప్రకటించి రైతుకు పంట నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. హంద్రీనీవా కాలువకు నుండి సాగునీరు వస్తున్న పంట కాలువలు లేని నేపథ్యంలో రైతులందరికీ సాగునీరు రావడంలేదని ఇది ప్రభుత్వం గమనించాలని ఆయన కోరారు. వాస్తవ పరిస్థితుల్లో గమనించి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం తుగ్గలి శాఖ కార్యదర్శి బన్నీ, సుంకన్న, లాలప్ప, రామాంజనేయులు, హనుమంతు, బీరప్ప, రంగన్న,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక





**వార్త పత్రిక షాద్ నగర్ ఏప్రిల్ 02:**కొండన్నగూడ సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్,పంచాయితీ కార్యదర్శి నాగమణి ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామ సభలో సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్ ఈకార్యక్రమంలో సర్పంచ్ అనురాధ సురేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం కొండన్న గూడా గ్రామానికి అందిస్తున్న రైతు భరోసా రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు మహాలక్ష్మి గృహజ్యోతి చేయూత పెన్షన్ల లాంటి వివిధ పథకాల గురించి చర్చించి వాటి ద్వారా ప్రజలు పొందుతున్న ఫలాల గురించి చర్చించడం జరిగింది అదేవిధంగా త్వరలో ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశ తలపెట్టిన బ్రేక్ ఫాస్ట్ పథకం ప్రతి కుటుంబానికీ అందించ తలపెట్టిన ఇన్సూరెన్స్ పథకం మరియు గ్రామంలో విద్యా ఆరోగ్యం తదితర అంశాలపై మాట్లాడుతూ మొక్కలు పెంచే కార్యక్రమం యొక్క ప్రాముఖ్యత పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని కార్యక్రమం రోడ్ల అక్రమ కట్టడాల గురించి కూడా చర్చించి గ్రామ అభివృద్ధిలో అందరు పాల్గొని గ్రామ అభివృద్ధి కి ప్రతి ఒక్కరు సహకరించని కోరారు ఈ సభకు హాజీరైనా మాజీ సభ్యులకు గ్రామ పేదలకు ధన్యవాదాలు తెలిపారు.

## మేకల తండా , బోడ చంద్రు తండా ల లో గోర్ మాటి ఆత్మ గౌరవ సదస్సు గోడ పత్రికలు ఆవిష్కరణ




**వార్త ప్రతిక :-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజక వర్గం మరిపెడ మండలం మాకుల తండా లో జరిగే భావసంగ్ మహారాజ్ కల్యాణం కు అలాగే బండ్లు తిరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరు అయి ఆ రోజు జరిగే గోర్ మాటి సదస్సు ను విజయవంతం చేయాల్సిందిగా జాతి ప్రజలను సమాయత్తం చేయడం కోసం పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ను తండా తండల లో లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ఆధ్వర్యం లో చేయడం జరిగింది అని డోర్నకల్ నియోజక వర్గ లంబాడీల ఐక్య వేదిక ఇంచార్జి బానోత్ ప్రవీణ్ నాయక్ తెలిపారు.డిమాండ్స్:-భావసంగ్ మహారాజ్ పేరు ను విస్మరించకూడదు.మ్యారమా భవానీ పేరు మీద ఎలాంటి రాజకీయాలకు తావు ఇవ్వకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేయాలి.ఈ కార్య క్రమం లో చంద్రు తండా సర్పంచ్ చంద్రు నాయక్, మాజీ సర్పంచ్ మంచ్యా నాయక్, మేకల తండా సేవలాల్ మహారాజ్ పూజారి బాల బోడ లు రవి నాయక్ శంకర్ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణి తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామపంచాయతీ




**ములుగు జిల్లా (ప్రతినిధి) వార్త పత్రిక :**తాడ్వాయి మండలంఉద్యానవన శాఖ ద్వారా నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ నుండి వచ్చిన కూరగాయల విత్తనాలు మినీ కిట్స్‌ను ఉద్యానవన అధికారి శ్రీకాంత్ 45 మంది రైతులకు పంపిణి చేశారు అనంతరం హార్టికల్చర్ ఆఫీసర్ శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ రైతులు అందరు కూరగాయల సాగు చేయాలి అని , ఆయిల్ ఫామ్ వేయాలి అని సేంద్రియ కూరగాయలు సాగుతో ఆరోగ్యం గా ఉంటారు అని మరియు ఆయిల్ ఫామ్ సాగుతో ఎకరంకు సుమారుగా లక్ష రూపాయలు వరకు ఆదాయం వస్తుంది అని పంటల మార్పిడి చేయాలి అని చూసించాడు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ శైలజ, ఉప సర్పంచ్ కాక రంజిత్ రైతులు సారయ్య గజ్జెల ఓంప్రసాద్ చెర్ప రవీందర్ గజ్జెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్




**వార్తాపత్రిక గండిపేట్:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికైనా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని చెప్పారు. గృహలక్ష్మి పథకం, భీమా పథకం మరియు మధ్యాహ్న భోజన పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు.

అదేవిధంగా, గ్రామ ప్రజల సహకారంతో నర్కూడ గ్రామాన్ని రాష్ట్రంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ సర్పంచ్ శ్రీ గడ్డం శేఖర్ యాదవ్ కి సూచించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీ గడ్డం శేఖర్ యాదవ్ , గ్రామ ఉప సర్పంచ్ శ్రీ మహేష్ ముదిరాజ్ , మండల అధికారులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## లాల్‌సాబ్ గూడలో వైభవంగా

# హనుమాన్ జయంతి ఉత్సవాలు

### భక్తి, సేవ, ఐక్యతకు ప్రతీకగా మారిన హనుమాన్ జయంతి వేడుకలు

**వార్తాపత్రిక, కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం పరిధి లాల్‌సాబ్ గూడ ఫేజ్-2లో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయి, మంత్రోచ్చారణలతో, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ వ్యవస్థాపకులు మద్దెల సాయిబాబా, ప్రధాన సలహాదారు చిన్నబాబు సమన్వయంతో జరిగిన ఈ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.








**ఉదయం నుంచే పూజా కార్యక్రమాలు:**

హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయం వేళలోనే అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి పాలు, పెరుగు, తేనె, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పుష్పాలతో, పట్టు వస్త్రాలతో స్వామివారిని అద్భుతంగా అలంకరించారు. ఈ అలంకరణ భక్తులను ప్రత్యేకంగా ఆకట్టుకుంది. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకుని తమ కోరికలను తీర్చుకోవాలని ప్రార్థించారు. “జై శ్రీరామ్”, “జై హనుమాన్” నినాదాలతో ఆలయం మార్మోగిపోయింది. మహిళలు, యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, 

ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ, హనుమాన్ జయంతి పర్వదినం ప్రతి భక్తుడికి ధైర్యం, భక్తి, నిస్వార్థ సేవను నేర్పే పవిత్ర సందర్భంగా పేర్కొన్నారు. ఆంజనేయ స్వామి భక్తి, శక్తి, నమ్మకం కలిగిన మహానుభావుడని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు అవసరమని అన్నారు.

ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మాట్లాడుతూ, యువత ధార్మిక విలువలను పాటిస్తూ సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. భక్తులకు సేవ చేయడం కన్నా గొప్ప పుణ్యం లేదని, అన్నదానం వంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో మేలు చేస్తాయని తెలిపారు.

**అన్నదానం -- సేవాస్ఫూర్తికి నిదర్శనం...!!!**

ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.

ఆలయ వ్యవస్థాపకులు మద్దెల సాయిబాబా, ప్రధాన సలహాదారు చిన్నబాబులు మాట్లాడుతూ భక్తుల సహకారంతో ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించడం, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడటం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని యోచిస్తున్నామని వెల్లడించారు. ప్రధాన సలహాదారు చిన్నబాబు మాట్లాడుతూ, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ఈ కార్యక్రమం విజయానికి నిదర్శనమని అన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని, మరిన్ని ధార్మిక కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించామని తెలిపారు.

**భారీగా హాజరైన భక్తులు...!!!**

ఈ ఉత్సవాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, మహిళలు, వృద్ధులు సహా వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం లాల్‌సాబ్ గూడ ప్రాంతంలో ఈ హనుమాన్ జయంతి వేడుకలు భక్తి, ఐక్యత, సేవాస్ఫూర్తికి ప్రతీకగా నిలిచాయి.

ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో సానుకూల మార్పులకు దారితీస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర్, రాము, శ్రీను, బాలరాజ్, కృష్ణ, విజయ్ కుమార్, హనుమంతు, పాషా, శివ, కార్పెంటర్ శివ, చందు, అత్తిలి శివ, మధు, సయ్యద్ ఖలీం, షబ్బీర్, రవి, రామకృష్ణ, అజయ్ గుప్తా, నయీం, బాలకృష్ణ, రాజు యాదవ్, శ్రీశైలం యాదవ్, వార్తాపత్రిక తెలంగాణ స్టేట్ సబ్ ఎడిటర్ పీట్ల శివకుమార్, ప్రజాగలం కోటేశ్వరరావు, టీఎస్9 న్యూస్ చానెల్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి చట్టబద్ధత బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:** అమరావతికి బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. అమరావతి బిల్లుపై రాజ్యసభలో చర్చ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలేశ్వరం అని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు రుణాలతో కాలేశ్వరం కట్టామని వివరించారు. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా కాలేశ్వరం నిర్మించామని చెప్పుకొచ్చారు. కాలేశ్వరంపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చలేదని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కేసీఆర్ మద్దతు: ఎంపీ సురేశ్‌అంతకుముందు ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి మాట్లాడుతూ.. అమరావతికి గతంలోనే కేసీఆర్ మద్దతు తెలిపారన్నారు. అమరుల త్యాగాలతో తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. దేశంలోనే తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలబెట్టామన్నారు. ప్రాంతాల వారీగా వేరైనా అన్నదమ్ముల్లా కలిసుందామని కేసీఆర్ అన్నారని వెల్లడించారు. కనీసం చర్చ లేకుండా 7 మండలాలను ఏపీలో కలిపారని.. విభజన తీరుపై బీజేపీ తరచూ విమర్శలు చేస్తోందని అన్నారు. తల్లిని చంపి బిడ్డను తీశారన్నట్లు మాట్లాడారని సురేశ్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం అంటే ఒక డ్యాం.. ప్రాజెక్ట్ మాత్రమే కాదని ఎంపీ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాలేశ్వరం అని తెలిపారు. పైసా ఇవ్వకపోయినా కాలేశ్వరం కట్టామన్నారు. అయినా కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ రూ.లక్ష కోట్లు పోయాయని మాట్లాడారని చెప్పారు.

## కాంగ్రెస్ నేత కాటా శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద ఉద్రిక్తత



**సంగారెడ్డి జిల్లా,** ఆర్‌సీ పురంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిపై కాటా శ్రీనివాస్ అవినీతి ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటానని.. తడి బట్టలతో గుడిలో ప్రమాణం చేస్తానని కాంగ్రెస్ నేత తెలిపారు. అందులో భాగంగా (గురువారం) ఉదయం బీరంగూడ శివాలయం వద్ద ప్రమాణం చేయడానికి వాహనంలో బయలుదేరారు కాటా శ్రీనివాస్. ఇంటి బయటే పోలీసులు ఆయన వాహనాన్ని అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. శివాలయం వద్దకు వెళ్లే తీరుతానని కాటా శ్రీనివాస్ పట్టుబట్టారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తన కుటుంబ సభ్యులను గుడికి అనుమతించాలని పోలీసులను శ్రీనివాస్ కోరారు. చివరకు కాటా హైదరాబాద్ వైపు తరలించారు. ఇదీ విషయం...ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై కాటా శ్రీనివాస్ అవినీతి ఆరోపణలు, కాటా శ్రీనివాస్‌పై ఎమ్మెల్యే ప్రత్యారోపణలు చేయడంతో వార్ మొదలైంది. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తనపై చేసిన అవినీతి ఆరోపణలు నిజమైతే శివాలయంలో తడి బట్టలతో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. తాను ఎమ్మెల్యేపై చేసిన వ్యాఖ్యలకు పూర్తిగా కట్టుబడి ఉన్నానని, గుడిలో తడి బట్టలతో ప్రమాణం చేస్తానని కాటా శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సవాల్‌పై ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంకా స్పందించలేదు.

# హైదరాబాద్‌లో నోరు తెరిస్తే నోట్లోకి దోమలు వెళ్తున్నాయి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**హైదరాబాద్:** దోమలతో హైదరాబాద్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, నోరు తెరిస్తే నోట్లోకి దోమలు వెళ్తున్నాయని బీఆర్?ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వినూత్నంగా నిరసన తెలిపారు. నగరంలో దోమల బెడద తీవ్రంగా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఆ సమస్యను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దోమతెర ధరించి అసెంబ్లీలోని మీడియా హాల్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. మార్షల్స్‌పై మండిపడ్డ సుధీర్ రెడ్డి : మీడియా సమావేశం కోసం అసెంబ్లీకి ఫాగింగ్ యంత్రం, ఇతర సామగ్రితో వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి వాటిని లోపలికి తీసుకెళ్లేందుకు అనుమతి లేదని మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో ఆయన సమావేశాలు లేకపోయినా ఈ కొత్త నిబంధనలు ఎక్కడివని మార్షల్స్? తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దోమల బెడద లేకుండా నాలుగు, ఐదు సార్లు చర్యలు ఉండేవన్న ఆయన దోమల బెడదపై ఈ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆక్షేపించారు. దోమలను అరికట్టలేని ప్రభుత్వం అవసరమా : డెంగ్యూ, మలేరియా వంటి రోగాలతో పేద ప్రజలు ఆసుపత్రి పాలవుతున్నారని, దోమలు అరికట్టలేని ఈ ప్రభుత్వం అవసరమా అని ప్రజలు భావిస్తున్నారని సుధీర్ రెడ్డి చెప్పుకొచ్చారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పుడు మాత్రమే కొన్ని నిబంధనలు ఉంటాయని, దోమల బెడదపై అసెంబ్లీ మీడియా హాల్లో మాట్లాడదామని ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసుకుంటే మార్షల్స్ అడ్డుకున్నారని మండిపడ్డారు. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి : దోమల బెడదకు భయపడి ఎవరూ హైదరాబాద్ రావడం లేదని, ఇక్కడి నుంచి పారిపోతున్నారని ఎమ్మెల్యే సుధీర్?రెడ్డి ఆరోపించారు.



హైదరాబాద్‌లో దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని, లేదంటే హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు మరింత నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఏం సాధించిందని సంబరాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రజలు దోమ తెర కుట్టించుకునే పరిస్థితికి పూర్తి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. కరోనా వచ్చినప్పుడు మాస్కులు పెట్టుకున్నట్లే హైదరబాద్?లో దోమల బెడద తట్టుకోలేక దోమతెర కుట్టిం చుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో పరిస్థితి ఏ విధంగా ఉందంటే నోరు తెరిస్తే నోట్లోకి దోమలు పోతున్నాయి. దోమల కారణంగా ప్రజలు విపరీతంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వం సంపూర్ణంగా విఫలమైంది. ఏ చర్యలు తీసుకోవడం లేదు. ప్రజలను గాలికి వదిలేశారు. డెంగీ, మలేరియా, చికెన్ గున్యా వంటి రోగాలతో ఆసుపత్రుల్లో చేరుతున్నారు. గతంలో చేసినట్లు మీరు కూడా చేయండి. తప్పనిసరిగా దోమలు తగ్గిపోతాయి. తద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుంది. ప్రజలంతా సుఖఃసంతోషాలతో ఉంటారు. దోమలను కూడా అరికట్టలేని ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రశ్నిస్తున్నా. తప్పనిసరిగా దోమలను అరికట్టండి మహాప్రభో “ -సుధీర్ రెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యేదోమలను అరికట్టండి హైదరాబాద్ వాసులను కాపాడండి : హైదరాబాద్ నగరాన్ని మూడు ముక్కలు చేసి మరిన్ని సమస్యలకు కారణమయ్యారని సుధీర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దోమల బెడదతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌కు మరింత నష్టం కలుగుతుందన్న ఆయన ప్రతి డివిజన్‌కు 10 ఫాగింగ్ యంత్రాలు ఇవ్వాలని కోరారు. దోమలను అరికట్టండి హైదరాబాద్ వాసులను కాపాడండి అని విజ్ఞప్తి చేశారు. ఔటర్? రింగ్? రోడ్డు లోపల ప్రాంతాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మూడు కార్పొరేషన్లుగా విభజించింది. వాటిలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సైబరాబాద్? మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసింది. దీనిపై కొంతమంది ఎమ్మెల్యేలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే.

## జిల్లా మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు

**నల్లగొండ, ఏప్రిల్ 2 :** జిల్లా కేంద్రంతో పాటు, మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే ప్రధాన పత్రికల జర్నలిస్టులకు, డెస్క్ జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో మర్రి మహేందర్ రెడ్డి, చల్లా సాంబశివరెడ్డి, చింతకింది గణేశ్ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు మండలి చైర్మన్, మంత్రికి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. జిల్లా కేంద్రం, మున్సిపల్ కేంద్రాలలో అన్ని ప్రధాన పత్రికలతో పాటు డెస్క్ లో కూడా అధిక మంది జర్నలిస్టులు పని చేస్తుంటారని, గతంలో మాదిరిగానే యధావిధిగా అందరికీ అక్రిడిటేషన్ వచ్చేలా జీవోను సవరించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు చైర్మన్, మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మండలి చైర్మన్ గుత్తా సురేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు వచ్చేలా సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కమిషనర్ ప్రియాంక దృష్టికి తీసుకు వెళ్లి త్వరితగతిన ఈ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇన్‌చార్జి నాగేశ్వరరావు, సాక్షి ఎడిషన్ ఇన్‌చార్జి బి.జనార్ధన్ రెడ్డి, వివిధ పత్రికల రిపోర్టర్లు పులి మామిడి మహేందర్ రెడ్డి, మీసాల శ్రీనివాస్, గుండాల యాదగిరి, జిన్నా శ్రీనివాస్ రెడ్డి, పోగుల రమేశ్ పాల్గొన్నారు.



## రూ.550 కోట్ల సైబర్ క్రైమ్ కేసులో ముగ్గురి అరెస్టు..

**ఖమ్మం జిల్లా:** సత్తుపల్లి సైబర్ నేరాల కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసుకు సంబంధించి మరో ముగ్గురు బ్యాంక్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ కేసులో సీఆర్‌వోలు ఓర్సు కృప, మంద శ్రీహరిబాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సత్తుపల్లి సీఐ శ్రీహరి అరెస్టు చేశారు. ఈ కేసులో ఉడతనేని వికాస్ చౌదరి, బొప్పన నాగప్రియ, చంద్రుగొండకు చెందిన బ్యాంక్ మేనేజర్ అఖిల్ అబ్దుల్ ఇప్పటికే అరెస్టయిన సంగతి తెలిసిందే. అయితే, విచారణ సందర్భంగా తాజాగా అరెస్టయిన ముగ్గురు నిందితులు వారికి సహకరించినట్లు తేలింది. ఈ మేరకు ఓర్సు కృప, మంద శ్రీహరి బాబు, బీఆర్‌వో జుంజునూరి రాధాకృష్ణను సీఐ శ్రీహరి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. కాగా, రూ.549.95 కోట్లు దోచుకున్న కేసులో వీరిని పోలీసులు అరెస్టు చేశారు. నిందితులంతా అంతర్జాతీయ సైబర్ నేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో పోలీసులు గురినేరస్థులతో చేతులు కలిపినట్లు విచారణలో _ంచారు. షేర్ మార్కెట్లలో పెట్టుబడులు, బెట్టింగ్, మ్యాట్రిమోనీ, రివార్డు పాయింట్లు, గేమింగ్, క్రిప్టో కరెన్సీ వంటి మోసాలకు నిందితులు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధించి 24 మందిపై కేసు నమోదు కాగా ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు పోలీసులు.

## మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణకు అడ్డంకులు లేవు

**హైదరాబాద్:** మూసీ నది పునరుజ్జీవం, సుందరీకరణ ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ) ఊరటని చ్చింది. పర్యావరణ అనుమతులు లేకుండా గాంధీ సరోవర్ నిర్మాణం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ నేత పటోళ్ల కార్తీక్ రెడ్డి తమిళవాడు రాష్ట్రంలోని చెన్నైలోని నేషన్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)లో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ డిస్మిస్ చేసింది. కార్తీక్ రెడ్డి పిటిషన్‌ను విచారించలేము : ఈ పిటిషన్‌ను విచారించిన ట్రైబ్యునల్ పిటిషనర్ తన వాదనలకు సంబంధించి ఎటువంటి సాంకేతిక, శాస్త్రీయ ఆధారాలను సమర్పించలేదని పేర్కొంది. కేవలం అనుమానాలతో ప్రాజెక్టును అడ్డుకోలేమని, పర్యావరణ ఉల్లంఘనలు జరుగుతున్నాయని నిరూపించడంలో పిటిషనర్



విఫలమయ్యారని ట్రైబ్యునల్ అభిప్రాయపడింది. గాంధీ సరోవర్, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు సంబంధించి అన్ని రకాల అనుమతులు తీసుకున్న తర్వాతే ముందుకెళ్తామని ప్రభుత్వ న్యాయవాది ఎన్?జీటీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్టు సమగ్ర నివేదిక పూర్తి అవుతోందని, గాంధీ సరోవర్‌కు సంబంధించి తుది నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉందని అన్నారు. అటు తర్వాత పర్యావరణానికి ఏమైనా నష్టం వాటిల్లుతుందా అన్న అంశాన్ని కూడా విశ్లేషిస్తామని ఎన్‌జీటీకి హామీ ఇచ్చారు. దీంతో ఈ దశలో పటోళ్ల కార్తీక్ రెడ్డి పిటిషన్‌ను విచారించలేమని ఎన్?జీటీ స్పష్టం చేసింది. మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం : మూసీ పునరుజ్జీవంలో భాగంగా ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వరాలయానికి భూమి పూజ కూడా చేసింది. గాంధీ సరోవర్‌కు సంబంధించి నేషల్ గ్రీన్ ట్రిబ్యూనల్‌లో కొంత ఊరట లభించడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూసీ సుందరీకరణ పనుల్లో వేగం పెంచే అవకాశం ఉంది. మూసీ నదిలో మురుగునీరు కలవకుండా ఎస్‌టీపీల నిర్మాణం, నది పరివాహక ప్రాంతాల్లో రిటైనింగ్ వాల్స్, చెక్ డ్యామ్‌ల ఏర్పాటు వంటి పనులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ తగిన న్యాయం చేస్తాం : మూసీ నది అభివృద్ధిలో భాగంగా ఎవరినీ నిరాశ్రయులను చేయమని గతంలో సీఎం రేవంత్? రెడ్డి స్పష్టం చేశారు. మూసీ పరిధిలో ఉన్న బాధితులందరికీ పునరావాసం కల్పిస్తామని తెలిపారు. మెరుగైన జీవన విధానానికి కావాల్సిన ప్రమాణాలు, విద్య, వైద్య సదుపాయాలు కల్పించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ తగిన న్యాయం చేస్తామని శాసనమండలిలో ప్రకటించారు. రెచ్చగొట్టే వారి ఉచ్చులో పడవద్దని మూసీ ప్రాంత ప్రజలను కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జగన్ ప్లాన్ బి మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు



**గుంటూరు, ఏప్రిల్ 2:** మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ( తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. అమరావతి రాజధానిగా అన్ని పార్టీలు ఒప్పుకున్నాయని.. గతంలో జగన్ కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారని తెలిపారు. 2019 ఎన్నికల ప్రచారంలో అమరావతే రాజధాని జగన్ చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మూడు రాజధానుల పేరుతో జగన్ మూడు ముక్కలాటాడి రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. వైజాగ్‌ను జగన్ సర్వనాశనం చేశారని. ఉత్తరాంధ్ర ప్రజలు బెంబేలెత్తిపోయారన్నారు. 2024లో ఎన్డీయే కూటమికి అత్యధిక మెజార్టీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. జగన్.. ప్రజాభిప్రాయానికి గౌరవం ఇచ్చే రాజకీయ నాయకుడైతే అమరావతి ప్రజలకు, రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పేవారన్నారు. ఇష్టం వచ్చినట్లు వ్యంగ్యంగా మావిగన్ అంటున్నారని విమర్శించారు. కర్నూలులో హైకోర్ట్ ఏర్పాటుకు గత ప్రభుత్వ పాలనలో తీర్మానం చేశారా అని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో చట్టం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ ఇస్తారని తెలిపారు. అమరావతి నుంచి పూచిక పుల్ల కూడా కదిలించలేరని ఆనాడే చెప్పానని తెలిపారు. పరిజ్ఞానం లేకుండా ప్లాన్ బి అంటూ మాట్లాడే మాటలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

## అమరావతి పేరు వింటేనే జగన్ విషం కక్కుతున్నారు

**అమరావతి, ఏప్రిల్ 2:** ఎన్డీఏ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు( (గురువారం) టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ రోజు ఒక చరిత్రాత్మక దినంగా నిలుస్తోందని తెలిపారు. రాజ్యసభలో రాజధాని అమరావతి బిల్లు ఆమోదం పొందబోతోందని.. కేంద్ర సహకారంతో పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందుతోందని అన్నారు. అమరావతికి అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన అతి తక్కువ సమయంలోనే బిల్లును పార్లమెంట్‌లో కేంద్రం ప్రవేశపెట్టిందని సీఎం తెలిపారు.జగన్ వైఖరి మారదు. .'అమరావతి మనకు ఒక సెంటిమెంట్. 5 ఏళ్ల పాటు రాజధాని లేకుండా చేశారు. ఇప్పుడు మావిగన్ అని మాట్లాడుతున్నారు... అమరావతి పట్ల వారికున్న ద్వేషానికి ఇది పరాకాష్ట. అమరావతి పేరు పలకడానికే జగన్ ఇష్టపడరు. అందుకే మావిగన్ అని వింత పేరును తీసుకొచ్చారు. గతంలోనూ 'ఎస్ఆర్ఎం అమరావతి' అని పేరు ఉంటే. ఎస్ఆర్ఎంగా మార్పించారు. అమరావతి పేరు వింటేనే జగన్‌కు కంపరంగా ఉండి నిత్యం విషం కక్కుతున్నారు. అమరావతి పట్ల



జగన్ వైఖరి భవిష్యత్తులోనూ మారదని నిన్నటితో మరోసారి స్పష్టమైంది' అని సీఎం వ్యాఖ్యానించారు.సంబరాలు జరుపుకునే సమయం...మా రాజధాని అమరావతి అని ప్రతీ ఒక్కరిలో భావన రావాలని ముఖ్యమంత్రి తెలిపారు. బిల్లును ఆమోదించి చేయూతనిచ్చిన కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాజ్యసభలో ఆమోదం పొందిన తర్వాత పార్లమెంట్‌లో ఆమోద ప్రక్రియ పూర్తయినట్లే అని చెప్పుకొచ్చారు. బిల్లు పాస్ అయినందుకు ఈ రోజు సాయంత్రం అన్ని గ్రామాల్లో పండుగలా కార్యక్రమాలు జరపాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వారికి నచ్చిన రీతిలో రాజధాని సంబరాలు జరుపుకునే సమయమిది అని అన్నారు. ఇవాళ అమరావతి బిల్లు ఆమోదం పొందినందుకు ప్రతి ఒక్కరూ కేంద్రానికి ధన్యవాదాలు తెలపాలన్నారు. ఈరోజు మధ్యాహ్నం రాజధానికి శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెం వెళ్తున్నట్లు తెలిపిన సీఎం.. అక్కడ రాజధాని సంబరాల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. దేశంలోని వివిధ పుణ్యస్థలాల నుంచి తెచ్చిన నీళ్లు, మట్టి ఉంచిన పవిత్ర ప్రాంతం ఉద్దండరాయునిపాలెం అని ముఖ్యమంత్రి తెలిపారు.సంకల్పం తీసుకుందాం.'మనం అనుకున్న అభివృద్ధి సవ్యంగా సాగాలని ప్రతి ఒక్కరూ కోరుకోవాలి... సంకల్పం తీసుకోవాలి. మన రాజధానికి స్థిరత్వం వచ్చేలా సహకరించిన ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, మద్దతు తెలిపిన వారికి కృతజ్ఞతలు. గత ఐదేళ్లు మీకు 3 రాజధానులా అని ఎగతాళిగా మాట్లాడారు. ఏకైక రాజధాని అమరావతి అని గౌరవంగా చెప్పుకునే రోజు వచ్చింది. కర్నూలులో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు కూడా సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చేస్తాం. అన్ని రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం ముందుకెళ్తోంది' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.టెలీకాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ.. బిల్లు ఆమోదం సంతోషకరమని వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ సాధించిన విజయంగా అభివర్ణించారు. సాయంత్రం నిర్వహించే కేంద్రానికి మద్దతు తెలిపే కార్యక్రమాల్లో జనసేన, బీజేపీ పాల్గొంటాయని మంత్రి నాదెండ్ల మనోహర్, మాధవ్ తెలిపారు.

## ప్రధాని మోదీని కలిసిన మంత్రి లోకేశ్.. ఏపీ ప్రజల తరపున ధన్యవాదాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్02:** రాజధాని అమరావతి చట్టబద్ధతకు సంబంధించిన బిల్లు ఉభయ సభల్లో ఆమోదం పొందడంతో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ బిల్లుల ఆమోదంతో రాజధానికి పట్టిన గ్రహణం వీడిందని ఆయన పేర్కొన్నారు. అమరావతికి చట్టబద్ధత వచ్చిందన్నారు. గురువారం న్యూఢిల్లీలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ సమయంలో అమరావతికి దీప హారతులు ఇద్దామని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం రాత్రి 7 గంటలకు అంతా ఇళ్ల ఎదుట దీపాలు వెలిగిద్దామని సూచించారు. ఈ దీపాలతో సెల్ఫీ తీసుకుని సోషల్ మీడియాలో షేర్ చేయాలని ప్రజలను మంత్రి లోకేశ్ కోరారు. చహ్యాష్ట్యాగ్‌తో అందరూ ఫొటోలు షేర్ చేయాలని ప్రజలకు మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. అమరావతికి సహకరించిన అందరికీ ఈ సందర్భంగా లోకేశ్ ధన్యవాదాలు



తెలిపారు.ఆంధ్రుల గుండెచప్పుడు అమరావతి: సానా సతీశ్అమరావతి అంటే.. 5 కోట్ల ఆంధ్రుల గుండెచప్పుడు అని టీడీపీ రాజ్యసభ సభ్యుడు సానా సతీశ్ న్యూఢిల్లీలో అభివర్ణించారు. సీఎం చంద్రబాబు పిలుపుతో రైతులు 33 వేల ఎకరాల భూములు ఇచ్చారని గుర్తు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అమరావతిని నాశనం చేసిందని మండిపడ్డారు. 'మావిగన్' పేరుతో కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారని ఆయన ఎద్దేవా చేశారు.వైఎస్ జగన్ చంచల మనస్తత్వానికి 'మావిగన్' ప్రతిపాదనే ఒక నిదర్శనమని పేర్కొన్నారు. దేశంలో 40 పార్టీలు మద్దతు తెలిపిన రాజధాని అమరావతిని.. వైసీపీ వ్యతిరేకించడం దురదృష్టకరమని ఎంపీ సానా సతీశ్ తెలిపారుఅమరావతికి చట్టబద్ధత బిల్లుకు(బుధవారం) లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. ఈ రోజు (గురువారం) బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టనున్నారు. హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు రాజ్యసభలో బిల్లుపై చర్చ జరగనుంది.ప్రధాని మోదీకి మంత్రి నారా లోకేశ్ కృతజ్ఞతలు

అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఈ రోజు ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

## ఏపీని అప్పుల ఊబిలో నెట్టేశారు.. వైసీపీపై మంత్రి రామానాయుడు ఆగ్రహం

**రాజమండ్రి, ఏప్రిల్ 2:** గత వైసీపీ పాలనలో ఏపీలో విధ్వంసం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడువ్యాఖ్యలు చేశారు. గురువారం రాజమండ్రి కలెక్టరేట్‌లో జరిగిన తూర్పు గోదావరి జిల్లా బడ్జెట్ అవుట్ రీచ్ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర విభజనతో జరిగిన నష్టం కంటే గత ఐదేళ్ల వైసీపీ పాలనతోనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వెంటిలేటర్ మీదకు వెళ్లిందన్నారు. నాడు తాడేపల్లి, ఇడుపులపాయ ఖజానాలు నింపుకొని.. రాష్ట్ర ఖజానా లూటీ చేశారని ఆరోపించారు.గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ఖాళీ చిల్లుకుండ ఇచ్చి పోయారంటూ మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2024-25లో జీఎస్డీపీ11.89 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పాలనలో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించుకుంటూనే, అభివృద్ధితో పాటు సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నామన్నారు.



వేసవిలో గోదావరి డెల్టా ప్రధాన కాలువలలో సిల్టును తొలగించేందుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు.గోదావరి డెల్టా లైడార్ సర్వే పూర్తయిందని.. త్వరలోనే డీపీఆర్ సిద్ధం చేస్తామని చెప్పారు. ఈనెల 15 నాటికి గోదావరి డెల్టాకు రబీ సీజన్ పూర్తవుతుందన్నారు. అవసరమైతే రైతుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని గోదావరి డెల్టా కాలువలకు సాగునీరు సరఫరా పొడిగిస్తామని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.

## అమరావతి బిల్లును వ్యతిరేకించిన వైసీపీ.. రాజ్యసభ నుంచి వాకౌట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 2:**



అమరాతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ కొనసాగుతోంది. లోక్‌సభలో వ్యతిరేకించిన విధంగానే రాజ్యసభలోనూ ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకి ంచింది. చర్చలో భాగంగా వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై బిల్లులో లేదన్నారు. అమరావతిలో ఒక్క శాశ్వత నిర్మాణమైనా జరగలేదని తెలిపారు. రాజధాని రైతులకు ప్లాట్లు ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేదన్నారు. రాజ్యాంగంలో రాజధాని అంశం ఎక్కడ ఉందని ఎంపీ ప్రశ్నించారు. అనేక అంశాలపై బిల్లులో క్లారిటీ లేదన్నారు.అమరావతిని వైసీపీ ఎప్పుడూ వ్యతిరేకించలేదని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. రైతుల నుంచి 50 వేల ఎకరాలు సేకరించారని.. ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. మౌలిక వసతులకే రూ.2 లక్షల కోట్లు అంటున్నారని తెలిపారు. రెండేళ్లలోనే రూ.3.40 లక్షల కోట్ల అప్పు చేశారని.. ఇలాగే కొనసాగితే రూ.14 లక్షల కోట్లకు అప్పు చేరుతుందని చెప్పుకొచ్చారు. అమరావతి అతిపెద్ద కుంభకోణమని వైవీ సుబ్బారెడ్డి ఆరోపించారు. ఆపై అమరావతి బిల్లును వ్యతిరేకిస్తూ వైసీపీ రాజ్యసభ నుంచి వాకౌట్ చేసింది.

## తెలుగు ప్రజలంతా గర్వించాల్సిన సమయమిది: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**అమరావతి:** తెలుగు ప్రజలందరికీ నేడు చరిత్రాత్మకమైన రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి బిల్లును తెలుగు ప్రజలంతా గర్వంగా భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మారిందని.. నేడు ఆ లోటు భర్తీ కానుందని రామ్మోహన్ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ విభజన జరిగిన తీరుకు తాము వ్యతిరేకమని.. రాజధాని బిల్లు ఎందుకు తెచ్చారనేది అందరూ తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటికీ సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకోవాలని తమ నాయకుడు సీఎం చంద్రబాబు నేర్పించారని కేంద్ర మంత్రి అన్నారు. వాజ్‌పేయి హయాంలో 3 రాష్ట్రాల విభజన జరిగిందని.. ఆ సమయంలో ఎలాంటి



ఇబ్బందులూ రాలేదన్నారు. కానీ, ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో ఏపీకి రాజధాని లేకుండా వదిలేయడంతోనే సమస్య మొదలైందన్నారు. ఆ సమయంలో ఏపీకి రూ.16 వేల కోట్ల రెవెన్యూ లోటు ఉందని చెప్పుకొచ్చారు. 2019 నుంచి 2024 మధ్య ఏపీలో చీకటి రోజులు ఉన్నాయని రామ్మోహన్ నాయుడు అన్నారు.మూడు రాజధానుల పేరుతో గందరగోళం సృష్టించారని.. రాజధాని కోసం ఉద్యమించిన రైతులను తీవ్రంగా హింసించారని కేంద్ర మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణులు అని కూడా చూడకుండా లాఠీలతో కొట్టించారని మండిపడ్డారు. ప్రజా రాజధాని అమరావతి చరిత్రలో గుర్తుంటుందన్నారు. కృష్ణానది తీరంలో అమరావతి నిర్మించాలనేది ఏపీ ప్రభుత్వ నిర్ణయమని.. ఐకానిక్, వరల్డ్ క్లాస్ రాజధానిగా నిర్మాణం జరుగుతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు నివ్వెరపోతున్న ప్రపంచం: ఎంపీ లక్ష్మణ్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 02:** రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఎద్దేవా చేశారు. రాష్ట్రాలకు రాజధాని గురించి చట్టంలో ఉందా? అని ఆ పార్టీ అధినేత జగన్ ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నారు. తాజాగా 'మావిగన్' అనే పేరు తీసుకొచ్చారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. దాంతో పిల్ల కాంగ్రెస్ పిల్ల చేష్టలకు ప్రపంచం నివ్వెరపోయిందని ఎద్దేవా చేశారు. పిల్ల చేష్టలతో రాజధాని అంశంలో వైసీపీ మూడుముక్కలాట ఆడిందని మండిపడ్డారు.ఎన్నికల్లో పిల్ల కాంగ్రెస్, తల్లి కాంగ్రెస్‌ను ప్రజలు మట్టి కరిపించారని గుర్తు చేశారు. రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు ఆమోదంపై గురువారం రాజ్యసభలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కె.లక్ష్మణ్ మాట్లాడారు. దేశ భాషలందు తెలుగులెస్స అంటూ ఆయన తన ప్రసంగాన్ని ప్రారంభించారు.అమరావతి కోసం సుదీర్ఘ పోరాటం చేసిన రైతులకు నమస్కారాలు తెలిపారు. తెలుగు జాతి చరిత్ర అందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష చేసి.. ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. రాజధాని కోసం 29 వేల మందికిపైగా రైతులు తమ భూములు ఇచ్చారని పేర్కొన్నారు.ఏపీ, తెలంగాణను గతంలో కొంతమంది ప్రముఖులు విలీనం చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ గుర్తు చేశారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను గత ప్రభుత్వాలు నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు.కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోరాటం చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఎన్టీఆర్ కృషి చేశారని ఎంపీ కె.లక్ష్మణ్ తెలిపారు. బీసీలు, అట్టడుగు వర్గాలకు అవకాశాలు కల్పించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చడంలో చంద్రబాబు పాత్ర మరువలేనిదన్నారు. విభజన జలను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. చొక్కాలు మార్చినట్లుగా సీఎంలను కాంగ్రెస్ పార్టీ మార్చిందని చెప్పారు. తెలుగు ప్రజల కోసం ఎన్టీఆర్ పార్టీ స్థాపించారన్నారు.కాంగ్రెస్ విధానాలపై ఎన్టీఆర్ పోంతర్వాత అమరావతి కోసం చంద్రబాబు సంకల్పం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.రాజధాని ఏర్పాటు సందర్భంగా పార్లమెంట్ నుంచి మట్టి, పవిత్ర జలాలను అమరావతికి ప్రధాని మోదీ తెచ్చారన్నారు. ఏపీకి అండగా ఉంటామని భరోసా ఇస్తూ అమరావతికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారని తెలిపారు. అమరావతికి చట్టబద్ధత బిల్లు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. రాజధానిని ఎవరూ మార్చకుండా పార్లమెంట్‌లో చట్టం తెస్తున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వివరించారు.

## అమరావతే ఏకైక రాజధాని.. సంబరాలు జరపండి: మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి, ఏప్రిల్ 2:** జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నేతలతో మంత్రి నాదెండ్ల మనోహర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు నేడు రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందనుందని తెలిపారు. ఈ ప్రక్రియ పూర్తయిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా జనసేన శ్రేణులంతా పండగ వాతావరణంలో సంబరాలు జరపాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రతి ఇంట్లో, జనసేన కార్యాలయాల్లో దీపాలు వెలిగించాలని సూచించారు. దీపాలు వెలిగించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయాలన్నారు. రాజధాని కోసం జరిగిన పోరాటంలో అమరావతి రైతులు, మహిళలకు జనసేన పార్టీ, పవన్ కల్యాణ్ ఏ విధంగా అండగా నిలబడ్డారన్న విషయం ప్రజలకు వివరించాలని మంత్రి సూచనలు చేశారు. అమరావతికి చట్టబద్ధత కల్పించేలా ఆంధ్రప్ర దేశ్ పునర్విభజన చట్టం సవరణ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయడంలో పవన్ చేసిన కృషిని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ఒకే ఒక రాజధాని ఉంటుందని.. అది అమరావతే అని ఆనాడు పవన్ కల్యాణ్ మాట ఇచ్చారని గుర్తుచేశారు. ఆ మాటకు కట్టుబడి ఎలా పోరాటం చేశారో ప్రజలకు వివరించాలని టెలీకాన్ఫరెన్స్‌లో జనసేన పార్టీ నేతలకు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

